నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
బుధవారం | 04 అక్టోబర్ 2023 పేజీలు 8

నేడు సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్
# యూనిట్ ప్రారంభం


ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

**ప్రారంభించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**
జిల్లాలోని ఆదోని మండలం చిన్న పెండేకల్లు గ్రామంలో రూ. 4. 1కోట్లతో ఏర్పాటు చేసిన సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలో భాగంగా రాష్ట్రంలో 13సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లకు బుధవారం ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఆదోని మండలం చిన్న పెండేకల్లు గ్రామంలో ఏర్పాటు చేయనున్న సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ శంకుస్థాపన కార్యక్రమం బుధవరాం ఉదయం 10. 30గంటలకు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ మిగతా 2లో

పారదర్శకమైన ఓటర్ల జాబితాను
# రూపొందిస్తున్నాం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన అనర్హుల ఓటర్ల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని బూత్‌స్థాయి అధికారులతో ఇంటింటి విచారణ చేపట్టి ఓటర్ల జాబితాలో సవరించే ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేశ్‌కుమార్ మీనాకు నివేదించారు. మంగళవారం ఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఓటర్ల జాబితా పునః పరిశీలన, మిగతా 2లో


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెక్ ప్రక్రియకు
# అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

**- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన**


వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**
ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెక్ ప్రక్రియను అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి.సృజన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్‌మీనాకు వివరించారు. విజయవాడ నుంచి మంగళవారం ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెక్, ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమం-2024కు సంబంధించి రాజకీయ పార్టీలు సమర్పించిన క్లెయిమ్స్, అభ్యంతరాలు, చనిపోయిన, డూప్లికేట్, బదిలీ చేయబడిన, నకిలీ ఓటర్ల జాబితా వెరిఫికేషన్, ఎపిక్‌కార్డు జనరేషన్ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ మిగతా 2లో


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.సృజన

ముడుపులు తీసుకున్నారు...
# ముగించారు...

- ప్రభుత్వ భూమిలో జోరుగా అక్రమ మట్టి దందా
- ట్రాక్టర్లను తీసుకొచ్చి వదిలేసిన పోలీసులు
- ముడుపులతో మునిగి తేలుతున్న ప్రభుత్వాధికారులు
- ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తున్నా తెలియనట్టుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాధికారులు
- వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం
- పత్తికొండ ఆర్డీఓ

మట్టిని తవ్వుతున్న జెసిబి


**ఆస్పరి, మేజర్‌న్యూస్ :**
ఆస్పరి మండలంలో అనుమతులు లేకుండా వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా రెవిన్యూ, పంచాయతీ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. ఆస్పరి మిగతా 2లో

రైల్వే కోచ్‌ను
సందర్శించిన
# బీజేపీ నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:**
కర్నూలు మండలం ఈ.తాండ్రపాడు పంచలింగాల మధ్యలో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మంగళవారం బీజేపీ నాయకులు సందర్శించారు. కోడుమూరు అసెంబ్లీ కర్నూలు మండల అధ్యక్షుడు బెస్త ఈరన్న, ఓబీసీ మోర్చా మంల అధ్యక్షుడు రాంపుల్లయ్య ఆధ్వర్యంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని సందర్శించారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ రైల్వే కోచింగ్ భారీ బడ్జెట్ కేటాయించడం, రైల్వే స్టేషన్ నూతన హంగులతో నిర్మించడం ద్వారా కర్నూలు జిల్లాకు నూతన ఒరవడి సృష్టించడం నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్చాల లక్ష్మణ్‌నాయుడు, మోహన్, అజయ్, జగదీష్, రవి, మునీర్ పాల్గొన్నారు.


రైల్వే కోచ్ ఫ్యాక్టరీని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

సూర్య

బుధవారం | 04 అక్టోబర్ 2023

### ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్

## చెక్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి సమీక్ష నిర్వహించారు. ఫస్ట్ లెవల్ చెక్ ప్రక్రియను అక్టోబర్ 16వతేదీన ప్రారంభించి నవంబర్ 5వతేదీ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ జిల్లాలో ఓటింగ్ యంత్రాలకు ఫస్ట్ లెవల్ చెక్ ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాకు 7,020 బ్యాలెట్ యూనిట్లు, 5,460 కంట్రోల్ యూనిట్లు వచ్చాయని తెలిపారు. వాటి స్కానింగ్ ప్రక్రియ జరుగుతోందన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా అనమోలీస్, జంక్ క్యారెక్టర్స్, పది మంది కంటే ఎక్కువగా ఉన్న ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించి పరిశీలించడం జరుగుతోందని కలెక్టర్ సీఈవోకు వివరించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌వో మధుసూధన్‌రావు, జిల్లా పరిషత్‌సీఈవో నాసరరెడ్డి, ఈఆర్‌ఓ మల్లికార్జునుడు, రమ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

### నేడు సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్

## యూనిట్ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

హాల్‌లో జరుగనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తోపాటు ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

### ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు

## గడువు పొడిగింపు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా 2023-24 విద్యాసంవత్సరానికి గాను 10వతరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఎలాంటి అదనపు రుసుం లేకుండా గడువు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వతేఈలోపు అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 14సంత్సరాలు నిండిన వారు 10వతరగతికి, 15సంవత్సరాలు నిండి పది పాసైన వారు ఇంటర్మీడియట్‌కు ప్రవేశం పొందవచ్చన్నారు. మరింత సమాచారం కోసం ప్రభుత్వ పరీక్షల సహాయకులు చంద్రభూషణ్‌ను సంప్రదించాలన్నారు.

## ఆరోగ్యశ్రీ కేసులపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరంగారెడ్డి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్‌లో మంగళవారం ఆరోగ్యశ్రీ కేసులపై అన్ని విభాగాల హెచ్‌ఓడీలతో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలు మంచి పర్ఫామెన్స్ చేశాయని కొనియాడారు. ఆసుపత్రిలోని ఈఎన్‌టి, గైనిక్ విభాగాలు ఫర్మామెన్స్ ఇంకా ఇంప్రూవ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరిచరణ్, డాక్టర్లు హేమనళిని, హెచ్‌ఓడీలు ఇక్బాల్‌హుసేన్, శ్రీనివాసులు, సీతారామయ్య, మంజులభాయ్, లక్ష్మిభాయ్, వెంకటరమణ, శివబాలనగాంజన్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

ఇంటింటి సర్వే తదితర వాటిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్‌తో పాటు జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో పల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఓఆర్‌లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పార్టీల ప్రతినిధులు సూచించిన అనర్హుల ఓటర్ల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని బూత్‌స్థాయి అధికారులతో ఇంటింటి విచారణ చేపట్టి స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు సూచించిన 11,113 డూప్లికేట్, డెడ్ ఓటర్లకు గాను 4,376 ఓటర్లు పెండింగ్‌లో ఉన్నాయని తొలగించిన వెంటనే మిగిలినవి పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 73,597 ఎపిక్ కార్డుల జనరేషన్‌కు చర్యలు తీసుకుంటామని కమిషనర్‌కు వివరించారు.

## అందరికీ కార్పొరేట్ వైద్యం అందిస్తాం: ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికీ సంపూర్ణ వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని గ్రామస్థాయిలో ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. మంగళవారం రాతన గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్‌ప్రవీణ్‌కుమార్, డాక్టర్ ప్రతిమలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజప్ప, తహసీల్దార్ రవి, డీపీఎంఓ మేరిదాస్, మలేరియార సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, హెల్త్ కార్యదర్శి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి శివ, వీఆర్వో నాగేంద్ర, మైనార్టీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ టిఎండిహుసేని,



మహిళలకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు చాంద్‌బాష, విద్యాకమిటీ చైర్మన్ కోదండ, వైసీపీ సీనియర్ నాయకులు ఎర్రగుడి రామచంద్రారెడ్డి, జిట్టా నగేష్‌యాదవ్, నాగభూషణ్‌రెడ్డి, శభాష్‌పురం రాఘవరెడ్డి, లింగనేనిదొడ్డి గిడ్డయ్య పాల్గొన్నారు.



విద్యార్థిని, విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

## 13మంది విద్యార్థులు ఎంపిక

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో సెప్టెంబర్ 20నుంచి అక్టోబర్ 3వతేదీ వరకు జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-19 జిల్లా స్థాయి సెలెక్షన్స్‌లో ఏపీ మోడల్ స్కూల్ అండ్ కళాశాల విద్యార్థులు ఓర్వకల్లు నుంచి 13మంది ఎంపికయ్యారు. వివిధ క్రీడాంశాల్లో వంశీ, సంధ్య, వెంకటేశ్వరమ్మ, సాయికుమార్, జీవన్, ఇమ్రాన్, కిరణ్, సుజిత్, ఆకాష్, సువర్ణ, సాత్విక్, చైతన్యలు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శేఖర్ పాల్గొన్నారు.

### జిల్లాలో యువజన కాంగ్రెస్‌ను

## బలోపేతం చేయండి

### - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.సుధాకర్‌బాబు



సుధాకర్‌బాబును సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లాలో కాంగ్రెస్ అనుబంధ విభాగం యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం.సుధాకర్‌బాబు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సమీఉల్లా అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో సమీఉల్లా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.సుధాకర్‌బాబును మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యువ సైనికులు పనిచేయాలన్నారు. మీకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు నాగమధుయాదవ్, శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ముడుపులు తీసుకున్నారు...

# ముగించారు...

(మొదటిపేజీ తరువాయి)

మండల పరిధిలోని పుటకలమర్రి గ్రామ సమీపంలో 24 ఎకరాల్లో ఒక వెంచర్ వెలిసింది. ఆ వెంచర్‌కు ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేవు. ఆ వెంచర్లలో రోడ్లు వేయడానికి ప్రభుత్వ ఢీ పట్టా, ల్యాండ్ భూమిలో యధేచ్ఛగా మట్టిని ఏలాంటి అనుమతులు లేని ఒక వెంచర్‌కు రోడ్డు వేయడానికి మట్టిని అమ్ముతున్నారని సమాచారం తెలియజేయడంతో ప్రజలువెళ్ళి మట్టిని ఎక్కడకు అమ్ముతున్నారని రెవిన్యూ అనుమతి ఉన్నాయా అని అడగడం జరిగింది. అయితే అందుకు ఒక వ్యక్తి అది నా పొలమంటూ నా పొలాన్ని నేను ఎవరికైనా ఎంత లోతైనా తవ్వి అమ్ముకుంటానని, అందుకు ఎవరు అనుమతి నాకు అవసరం లే దని చెప్పడంతో స్థానిక ప్రజలు ఆస్పరి తహశీల్దార్ కుమారస్వామికి వలగొండ గ్రామంలో మట్టి అక్రమ రవాణా జరుగుతుందని సమాచారం ఇవ్వడంతో తహశీల్దార్ స్పందించి పోలీస్ అధికారులకు మట్టి తోలుతున్న జెసిబిని, ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్ వద్దకు తీసుకురమ్మని చెప్పడంతో పోలీస్ అధికారులు మట్టి తవ్వుతున్న ప్రాంతం వద్ద వెళ్ళి ఫోటోలు తీసుకొని జెసిబిని, 5 ట్రాక్టర్లను తీసుకొచ్చి పోలీస్‌స్టేషన్ వద్ద ఉంచారు. ఏమి మతలబు జరిగిందో, ఏమో తెలియదు. కానీ అయితే గడియారం ముల్లు గంట తిరగకముందే మట్టిని అక్రమ రవాణా చేసిన ఆ ట్రాక్టర్లను



మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు

విడిచిపెట్టారు. విషయం తెలుసుకొన్న విలేకరులు ఆ ట్రాక్టర్లను ఆధారాలతో పట్టిస్తే ఎందుకు విడిచి పెట్టారని ప్రశ్నించారు. అందుకు ఆ పోలీస్ అధికారి, తహశీల్దార్ సార్ ఫోన్ చేసి ట్రాక్టర్లను విడిచి పెట్టమని చెప్పారని, అందుకే విడిచి పెట్టానని సమాధానం చెప్పుకొచ్చాడు. ఇదే విషయాన్ని తహశీల్దార్ ట్రాక్టర్లను మీరు విడిచి పెట్టమని చెప్పారని పోలీస్ అధికారులు చేబుతున్నారని, ఏలాంటి చలానా కట్టకుండా ఆ ట్రాక్టర్లపై కేసులు నమోదు చేయకుండా ఏలా విడచి పెడుతారని విలేకరులు ప్రశ్నించగా, తహశీల్దార్ మాట్లాడుతూ, నేనేందుకు ఆ ట్రాక్టర్లకు విడిచి పెట్టమని చేబుతున్నానని, నేను చెప్పలేదని చెప్పడంతో అక్కడే ఉన్న పోలీస్ అధికారులు మాట్లాడుతూ, తహశీల్దార్ మీరు చెప్పినందుకు నేను వదిలి పెట్టానని, అలా నామీద చెప్పవద్దని పోలీస్ అధికారి ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు సమాధానంగా ఒకరి మీద ఒకరు నేను చెప్పలేదని డ్రామాకు తెరలేపారు. అయినప్పటికీ ఏదైనా ఒక ముద్దాయి బయటకు తీసుకు వెళ్లాలంటే జామీన్‌పై సంతకం పెట్టిన తరువాతే ఆ వ్యక్తిని బయటకు పంపిస్తారు. అలాంటప్పుడు నోటీ మాట మీద మట్టిని అక్రమ రవాణా చేసిన జెసిబిని ఐదు ట్రాక్టర్లను ఎందుకు విడిచి పెట్టారంటూ విలేకరులు ప్రశ్నించారు. అదే సమయానికి తహశీల్దార్ కార్యాలయానికి పత్తికొండ ఆర్డీఓ రావడంతో జరిగిన విషయాన్ని విలేకరులు



మాట్లాడుతున్న ఆర్డీఓ

చెప్పడంతో స్పందించిన ఆర్డీఓ వెంటనే జెసిబిని, 5 ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేయమని తహశీల్దార్ కుమార్ స్వామికి ఆర్డర్ వేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, ప్రభుత్వ భూమి అయిన ప్రైవేట్ పట్టా భూమి అయినా పిడికెడు మట్టిని కూడ తహశీల్దార్ అనుమతి లేకుండా అమ్మడానికి లేదని అక్కడి నుండి తరలించడానికి లేదని, వాల్టా చట్టాన్ని ఎవరైనా దిక్కరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అయితే ఆస్పరి మండలంలో రెవిన్యూ అధికారులు ముడుపులతో మునిగి తేలుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఈ ట్రాక్టర్లను గంట తిరగకముందే విడిచి పెట్టేసరికి ఆ విమర్శ నిజమైందని ప్రజాసంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఈ మట్టి అక్రమ రవాణా విషయంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్పందించి నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆస్పరి మండల ప్రజలు కోరుతున్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- జిల్లా నోడల్ అధికారి
- సర్వే పనులలో నిర్లక్ష్యంగా విధులు నిర్వహించిన ఎఎన్ఎంను మందలించిన నోడల్ అధికారి



**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా నోడల్ అధికారి జగదీస్ చంద్రారెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని మల్లెవేముల గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన?అకస్మికంగా తనిఖీ చేసారు.మల్లెవేముల గ్రామంలో ఎ ఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న మంజుల జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో చేపట్టిన సర్వేలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నట్లు స్థానిక వైద్యాధికారిణి జగనన్న ఆరోగ్య సురక్ష జిల్లా నోడల్ అధికారి జగదీశ్ చంద్రారెడ్డికి ఫిర్యాదు చేయడంతో ఆయన ఆమెను విధులపట్ల నిర్లక్ష్యం వహించకూడదని మందలించారు. జిల్లాలో నిర్వహిస్తున్న నర్సాపురం, ఎర్రగుంట్ల-1, మల్లెవేముల, జమ్మలదిన్నె గ్రామాలలోని ప్రత్యేక వైద్య శిబిరాలను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే మల్లెవేములలో నిర్వహించిన వైద్యశిబిరంలో 26 మంది వ్యాధి గ్రస్తులకు ఆళ్ళగడ్డ, నంద్యాల, వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు పట్టణాలలోని కార్పోరేటు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఉన్న ఆసుపత్రులకు మేరుగైన చికిత్సల కొరకు సిఫారసు చేసినట్లు డా.ఇమ్రాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో మహమ్మద్ దౌ లా, మండల విస్తరణ అధికారి సుదర్శన్ రావు,స్పెషలిస్ట్ వైద్యులు డా.కె.రాధికా జ్యోతి, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ అంజలి డాక్టర్ శివ మోహన్ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, వీఆర్వో వెంకట్రాంరెడ్డి, ఎంపిహెచ్ఎస్ఈఓ వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్, సిబ్బంది గరేట్ బాగ్యలక్ష్మి, మంజుల, ఫార్మాసిస్ట్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## టెండర్ నోటీసు

పురపాలక సంఘ కార్యాలయము డోన్, తేదీ: 29/09/2023.

డోన్ పురపాలక సంఘములో పురపాలక కమీషనర్ వారు పరిపాలనా విధులు నిర్వహణ నిమిత్తం తేదీ01/10/2023 నుంచి తేదీ 31/03/2024 వరకు నెలసరి అద్దెపై ప్రైవేటు కారును బాడుగకు తీసుకొనుటకు టెండర్లు కోరుచున్నవి.

| వ.నెం | పనిపేరు | అంచనామొత్తం | ధరవత్తు మొత్తం | షెడ్యూలు ఖరీదు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | కమిషనర్ వారు | రూ.35,000/- | రూ.1000/- | రూ.200/- |
| పరిపాలన విధులు నిర్వహణ | ఒకనెలకు | | | |
| నిమిత్తం నెలసరి అద్దెపై ప్రైవేటు కారును సరఫరా చేయుటకు(సాధారణ విధులు) | | | | |

నిబంధనలు:

1. నెల ఒక్కటికి రూ.35,000/-లకు అద్దె కింద చెల్లించబడును(నెల ఒక్కటికి 2500కిలోమీటర్లు)
2. సరఫరా చేయవలసిన వాహనము టాక్సీ అయి ఉండవలెను. డ్రైవరుకి డ్రైవింగ్ లైసెన్స్ బ్యాడ్జి కలిగి ఉండవలెను.
3. రూ.35,000/-లలో డీజిల్ ఖర్చు, డ్రైవరు బత్తా మరియు కారు బాడుగు కలిసి ఉండును.

టెండర్ షెడ్యూల్స్:

1. టెండర్ షెడ్యూలు జారీ చేయు తేదీ: 30/09/2023
2. టెండరు షెడ్యూలు చెల్లించుటకు చివరి తేదీ: 06/10/2023
3. టెండరు దాఖలు చేయుటకు చివరి తేదీ: 06/10/2023 మధ్యాహ్నం 3.00గంటల వరకు
4. టెండర్ ఓపెన్ చేయు తేదీ: 06/10/2023 మధ్యాహ్నం 4.గంటల తరువాత వచ్చిన టెండర్లు స్వీకరించుటకు గాని, తిరస్కరించుటకు గాని కమిషనర్, డోన్ పురపాలక సంఘము వారికి అధికారము గలదు.

కమిషనర్,
డోన్ పురపాలక సంఘం.

# భవ్యశ్రీని చంపిన వారిని కఠినంగా శిక్షించాలి



వినతీపత్రం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** భవ్యశ్రీ చంపిన వారిని కఠినంగా శిక్షించాలంటూ పలుకూరు వడ్డెర సంఘం మరియు ఎపీ ఎం.ఆర్.పి.ఎస్ సభ్యులు బనగానపల్లె తహాశీల్దార్కువినతీపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ భవ్యశ్రీని చంపిన వారిని ఎన్. కౌంటర్ చేయాలని నేడు దళితులకు ఒక న్యాయం అగ్రవర్ణాల వారికి ఒక న్యాయం జరుగుతుందని అందుకే ఇలాంటి అఘాయిత్యాలు రాష్ట్రంలో చోటుచేసుకుంటున్నాయని అన్నెం పుణ్యం ఎగు రని ఆ అమ్మాయిని ప్రేమ పేరుతో వంచించి కడతేర్చిన వారిని కఠినంగా శిక్షించాల ని వారు డిమాండ్ చేశారు.వడ్డెర సంఘం జాతీయ అద్యక్షులు శిల్పి సుబ్బరాయుడు , ఎం.ఆర్.పి.ఎస్ నాయకుడు పెద్ద మునెయ్య, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ ఇంటికి వెలుగు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్ :** ఆడపిల్ల ఇంటికి వెలుగు అని నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్అల్తాఫ్ అన్నారు. నారాయణపాఠశాలల ఏజీఎం రమేష్కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం మాధవనగర్లోని నారాయణ పాఠశాలలో డాటర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిలా, సోదరిలా, నాన్నకు నీడలా, అమ్మకు తోడుగా, సోదరుడికి అండగా ఉంటుందన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆర్ఐ దుర్గాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి, రాధ పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగ కార్మిక సమస్యలను పరిష్కరించాలి



నిరసన తెలియ.జేస్తున్న డిపో కార్మికులు, సీఐటీయు నాయకులు

**ఆదోని, మేజర్న్యూస్ :** ఆర్టీసి ఉద్యోగ కార్మిక సమస్యలను పరిష్కరించాలని డిపో కార్యదర్శి అజీమ్ ఖాన్, సీఐటీయు జిల్లా కార్యదర్శి ఎం.డి. అంజిబాబులు పేర్కొన్నారు.ఎస్డబ్ల్యూఫ్ పిలుపు మేరకు, మంగళవారం ఆర్టీసి డిపో వద్ద ధర్నా కార్యక్రమం డివై ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెండింగ్లో ఉన్న ఉద్యోగ కార్మికులకు గ్రాచ్యూటీ ఇవ్వాలని, అద్దె బస్సులను ప్రభుత్వమే నడపాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలని, వారికి రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయు సీనియర్ నాయకులు మహానందిరెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్ గోపాల్, ఆర్టీసి డ్రైవర్ ప్రసాద్, పాల్గొన్నారు.

## పేదవాడి ఆరోగ్యానికి పెద్ద పీట వేసిన జగన్

**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** పేదవాడి ఆరోగ్యనికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారని వైయస్సార్సీపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తమరెడ్డి.వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డిలు పేర్కొన్నారు.మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్న తుంభళంగ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ నందు జరిగిన జగనన్న ఆరోగ్యసురక్షి కార్యక్రమాన్ని మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య ఆదికారణి డాక్టర్ శాంతి జ్యోతి ప్రారంభించారు.అనంతరం వారు పలువురు రోగులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద గ్రామీణ ప్రాంతాలాలో ఉన్నపేదలప్రతి ఇళ్ళకు వైద్య సిబ్బంది వెళ్లి వారి కుటుంబాలలో ఉన్న వ్యాధిగ్రస్తులను గుర్తించి అటు వంటి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం అక్కడే మందులు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ఇప్పటికే వందలాది మంది రోగులకు వైద్యం చేయించడం జరిగిందన్నారు. అలాగునే డాక్టర్ శాంతి జ్యోతి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షి పథకం ద్వారాప్రతిరోగి రూ 5 లక్షల వరకు వరకువైద్యం చేయించుకోవచ్చాన్నారు. అలాగే వైద్య శిబిరం వద్దఏర్పాటు చేసిన స్టాళ్ళను వారు పరిశీలించారు.అనంతరంఆరోగ్యశ్రీ. ఆరోగ్య సంరక్షణ కార్డులను రోగులకుపంపిణీ చేశారు. డివిల్ డివో నాగేశ్వరరావు. ఎంపిడివో ప్రభాకర్.మండల తాహాశీల్దార్. వీరేంద్రగౌడ్.డాక్టర్ శాంతి జ్యోతి.ఇవోఆర్డీ జనార్ధన్.ఎంపిటిసిలు ముత్తమ్మ.బడేమ్మ. అంగన్వాడీ సూపర్ వైజర్ వీరగోవిందమ్మ గ్రామా పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి. ఏఎన్ఎంలు. అంగన్వాడీ కార్యకర్తలు. ఆషావర్కర్లు. గ్రామవైసీపీ నాయకులు ఎల్లప్ప. తెలుగు వీరేష్.యోహాన్. సచీవాలయం సిబ్బంది. గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.






# నగరంలో ఇద్దరు మహిళలు అదృశ్యం



ఖాజాబీ



శైలేష

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు మహిళలు అదృశ్యం.నగరంలోని కడక్పూడలో నివాసముంటున్న ఖాజీబీ అనే మహిళ గత నెల 25వతేదీ నుంచి కనిపించడం లేదని భర్త అరీఫ్బాష మంగళవారం వన్టౌన్ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీ సులు తెలిపిన వివరాల మేరకు.. అరీఫ్బాష గౌడ పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. 15ఏళ్ల క్రితం పెళ్లి అయిన దంపతులకు సంతానం కలుగలేదు. గత నెల 25వతేదీన ఇంటి నుంచి వెళ్లిన ఖాజాబీ తిరిగి రాకపోవడంతో భర్త పలు చోట్ల విచారణ చేసిన ఆచూకీ లభించలేదు. దీంతో భర్త పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. అరీఫ్బాష ఫిర్యాదు మేరకు వన్టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అలాగే కుమ్మరిగేరిలో నివాసముంటున్న శైలేష (33) సం,,ల మంగళవారం మధ్యాహ్నం నుండి కనబడడం లేదని గుర్తు పట్టిన వారు ఎవరైనా సమాచారాన్ని వన్టౌన్ పోలీసులకు తెలపాలని కోరారు.భర్త మురళీకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

**కర్నూలు క్రైమ్, మేజర్న్యూస్ :** గ్యాస్ లీకై తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న చంద్రకంటి సుజాత(35) అనే మహిళ మృతిచెందింది. గత నాలుగురోజుల క్రితం నగరంలోని చిన్నమార్కెట్ వద్ద గ్యాస్ లీకై ఇల్లు దగ్ధమై మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన తెలిసిందే. ఈ సంఘటనలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతిచెందడంతో భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్టౌన్ పోలీసులు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బావిలో పడి యువకుడు మృతి

**కర్నూలు క్రైమ్, మేజర్న్యూస్ :** నగర శివారులోని జోహారపురంలో తెలుగు చిన్నమద్దిలేటి(27) అనే యువకుడు బావిలో పడి మృతిచెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. చిన్నమద్దిలేటి తన పొలంలో పనికి వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో నీరు తాగేందుకు బావి దగ్గరకు వెళ్లాడు. అయితే కాలుజారి బావిలో పడగా ఈత రాకపోవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

– వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎ.వొ అబ్దుల్ హక్

**అవుకుమేజర్,న్యూస్:** మండలంలోని అవుకు గ్రామంలో ఎం.సీ.ఎస్ నరసింహులు, శ్రీనివాస ఏజెన్సీ భవాని ఫర్టిలైజర్దుకానాన్ని అవుకు మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ తనిఖీ చేసి యూరియా ఎం.ఆర్.పి దర కన్నా ఎక్కువ ధరకు సరుకును అమ్మకూడదని లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇతర ఎరువులను యూరియాతో అనుసంధానం చేసి అమ్మరాదని తెలియజేశారు. త్వరలో రైతు భరోసా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంటుందని రైతులకు తెలియజేశారు.

# సారా విక్రేతలు అరెస్టు



అరెస్టు చూపిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్న్యూస్ :** మండలంలోని హుసేనాపురం గ్రామంలో నాటుసారా విక్రేత విక్రయిస్తున్న ఇద్దరు మహిళలను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సారా విక్రయిస్తున్న బోయ రేణుక, వంజ పద్మావతిలు సారా విక్రయిస్తుండగా అరెస్టు చేసి వారి వద్ద నుంచి 40లీటర్ల నాటుసారా సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నార. ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా మండలంలో నాటుసారా,మట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆళ్లగడ్డ మండలానికి 900 క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** మండలానికి 900 క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరైనట్లు ఏవో కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రబి సీజన్ కు సంబంధించి 40 శాతం సబ్సిడీపై విత్తనాలు వచ్చాయన్నారు. క్వింటాల్ ధర రూ.8100 కాగా 40 శాతం సబ్సిడీ రూ.3240 పోగా, రైతుకి క్వింటాల్ కి రూ.4860 ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శనగ విత్తనము జేజి-11 రకాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. శనగ విత్తనాలు కావలసిన రైతులు తమ రైతు భరోసా కేంద్రాల నందు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ తీసుకుని వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రైతులు తీసుకున్న శనగ విత్తనాలను కచ్చితంగా పంట సాగు చేసి ఈ క్రాప్ చేసుకోవాలన్నారు.

సూర్య

బుధవారం 04 | అక్టోబరు 2023

## 4 కాంస్య పతకాలు సాధించిన చైతన్య స్కూల్ విద్యార్థులు



విద్యార్థులతో స్కూల్ ప్రిన్సిపాల్ మౌలాబీ, ఎ ఓ నాగార్జున రెడ్డి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** జీత్ కునే డో టోర్నమెంట్‌లో ఎన్‌జిఓ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు 4 కాంస్య పతకాలు సాధించారు. మంగళవారం స్వామి వివేకానంద ఆడిటోరియంలో జరిగిన మూడవ జిల్లా స్థాయి జీత్ కునే డో టోర్నమెంట్ లో ఎన్ జి ఓ కాలనీ శ్రీ చైతన్య స్కూల్ చదువుచున్న 10 ఏళ్లలోపు విద్యార్థులు(శ్రీ నిషిత, యస్వంత్, రుతిక్, వినయ్ కార్తీక్) నాలుగు కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను స్కూల్ ఎ జి యం సురేష్, ఆర్ఐచౌదరి, ప్రిన్సిపాల్ మౌలాబీ, ఎ.ఓ. నాగార్జునరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నదియా, డీన్ శాలు మియా, ప్రైమరీ ఇంఛార్జి లక్ష్మి , ప్రీ-ప్రైమరీ ఇంఛార్జి పద్మ , కరాటే మాస్టర్ నాగేంద్ర మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## ముంపు భూముల రైతులను ఆదుకుంటాం..

- ఎకరానికి రూ. 30లక్షలు ఇప్పించేందుకు కృషి



గాజులదిన్నె ప్రాజెక్టు మర్మత్తు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** గాజులదిన్నె ప్రాజెక్టు ఎగువ బాగానా నీటి ముంపుకు గురయై భూములను పోగొట్టుకుంటున్న రైతులను ఆదుకుంటామని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి అన్నారు. మంగళవారం చెన్నకేశవరెడ్డి గాజులదిన్నె ప్రాజెక్టు మర్మత్తు పనులను పరిశీలించారు. పనులు ఏలా సాగుతున్నాయని డీఈ, ఏఈలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పనులు ఎన్ని నెలల్లో పూర్తి అవుతాయని ఇంకా ఎంత పని ఉందని అడిగి తెలుసుకున్నారు. గోనెగండ్ల, ఎన్నెకండ్ల, ఐరన్ ఒడ గ్రామాల ముంపు బాధిత రైతులు ఎమ్మెల్యే దృష్టికి తమ సమస్యలను తీసుకువచ్చారు. ఎకరంకూ రూ. 4.20 లక్షలు ఇస్తామంటే మాకు కుదరదు మా భూములు ఇచ్చేందుకు సిద్ధంగా లేమని తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే ఎకరంకు రూ. 30 లక్షలు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తామని అయితే ప్రస్తుతం సర్వేపనులు చేయించేందుకు అనుమతి ఇవ్వాలని రైతులను కోరారు. ఇందుకు రైతులు ఒప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ మాజీ సభ్యులు బందేనవాజ్, మన్సూర్, బాస్కర్ రెడ్డి, ధర్మకారి నాగేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

## 8న జిల్లా ఆర్చరీ జిల్లా జట్ల ఎంపిక పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 8వతేదీన కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి ఆర్చరీ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆర్చరీ సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య మంగళవారం తెలిపారు. ఈ ఎంపిక పోటీలు సీనియర్స్, జూనియర్స్ స్త్రీ, పురుషులు, బాల,బాలికలో విభాగంలో ఉంటాయన్నారు. ఈ పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు రూ.100 ప్రవేశ రుసుంతో నేరుగా హాజరుకావచ్చన్నారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరుగబోయే రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. మరిన్ని వివరాల కోసం 9393855460, 9032104158 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## రామాయణాన్ని చదివి వెలుగు పొందుతారు



ధార్మిక ప్రవచనాలు నిర్వహిస్తున్న దృశ్యం

**పాములపాడు, మేజర్‌న్యూస్ :** శ్రీమద్రామాయాణం మానవుని మాధవునిగా తీర్చిదిద్దుతుందని, స్వధర్మాచరణ ద్వారా నరుడు నారాయణ కావచ్చని నిరూపించే దివ్యగ్రంథం శ్రీమద్రామాయణమని, అన్ని చదివి వెలితిని పొందినవారు, శ్రీమద్రామయణం చదివి వెలుగును పొందుతారని తిరుమల తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా పాములపాడు మండలం ఎర్రగూడురు గ్రామంలోని శివాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ధార్మిక ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ధార్మిక ప్రవచనాలు, భజన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఆమంచి వెంకటేశ్వశర్మ శ్రీమద్రామాయణ విశిష్టత గురించి వివరించారు. అంతకుముందు గ్రామంలో నగర్ సంకీర్తన, శోభాయాత్ర చేశారు. ఎర్రగూడూరు గ్రామ సర్పంచ్ మంగా భాయి, ఎంపీటీసీ దర్గాభాయి, బీసీ సంఘం జాతీయ కార్యదరిశ బత్తుల సంజీవరాయుడు, ధార్మి క సంస్థ ప్రతినిధులు శ్రీరమణానందస్వామి, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు నాగేశ్వర స్వామి, పక్కీరప్పతాత స్వామి గురుకుల పీఠం కృష్ణాపురం బాబురావుస్వామి, కాండ్లోవత్ వెంకటేశ్వరనాయక్, జంగం నందయ్యస్వామి, వేంపెంట గురు వెంకటేశ్వర్లుస్వామి, భజన సంఘం అధ్యక్షుడు బోగినం నాగలింగమయ్య, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శంకర్‌గౌడ్, భజన గురువు కృష్ణగౌడ్, శింగారపు రాజేష్,రాజగోపాల్‌రెడ్డితోపాటు పెద్ద సంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

## అన్ని పార్టీల నాయకులు సహకరించాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్‌స్టేషన్ల ఏర్పాటు తదితర అంశాలపై అన్ని రాజకీయ పార్టీల నాయకులు అధికారులకు సహకరించాలని నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ పివి.రామలింగేశ్వర్ తెలిపారు. మంగళవారం ఆయన ఛాంబర్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు నియోజకవర్గ పరిధిలో పోలింగ్‌స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రకారమే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొన్ని పార్టీల నాయకులు పలు ప్రతిపాదనలు ఉంచారని, వాటి పురోగతిపై కూడా సమీక్ష నిర్వహిస్తామని, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

## స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదును విచారిస్తున్నాం.. సిఐ. రమేష్ బాబు



విలేకరులతో మాట్లాడుతున్న సిఐ రమేష్ బాబు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదును విచారణ చేస్తున్నామని ఆళ్లగడ్డ పట్టణ సీఐ రమేష్ బాబు విలేకరుల సమావేశంలో తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణ పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన సిద్ధం రెడ్డి రమణారెడ్డి, నంద్యాల జిల్లాలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 33 సార్లు ఫిర్యాదు చేశానని తనకు న్యాయం జరగలేదని అమరావతి లోని సీఎం క్యాంప్ కార్యాలయం పరిసరాలలో సోమవారంమీడియాతో చెప్పినట్లు కథనాలు రావడం జరిగిందన్నారు. జులై 08 2020 సంవత్సరంలో స్పందనలో సిద్ధం రెడ్డి రమణారెడ్డి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. స్పందనలోవచ్చిన ఫిర్యాదు మేరకు తాము పూర్తి విచారణ చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు దారుడు తండ్రి అక్కిరెడ్డి , ఫిర్యాదుదారుడి బావ పలుచాని బాల్రెడ్డి, మరో నలుగురు గత కొన్ని సంవత్సరాలుగా కలిసి ఉమ్మడిగా పురుగుల రసాయనక ,ఎరువుల మందుల వ్యాపారం చేసేవారన్నారు. 2020 సంవత్సరంలో ఉమ్మడిగా వ్యాపారం చేస్తున్న వీరు విడిపోయి బాగా పరిష్కారం చేసుకోవడం జరిగిందన్నారు. ఆస్తికి సంబంధించిన వ్యవహారంతో పాటు సమస్య న్యాయస్థానం పరిధిలో ఉండడంతో తాము జోక్యం చేసుకోలేదని సిఐ రమేష్ బాబు తెలిపారు. పూర్తి విచారణ చేసి పై అధికారులకు తాము తెలియజేయడం జరిగిందన్నారు. స్పందనతో పాటు పోలీస్ స్టేషన్ వచ్చిన ప్రతి ఫిర్యాదును పారదర్శకంగానే పరిశీలించి పరిష్కారం చూపుతున్నామని సిఐ రమేష్ బాబు స్పష్టం చేశారు. ఆయనతోపాటు పట్టణ ఎస్సై వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధే చంద్రబాబు లక్ష్యం..!

**రాజకీయ కక్షతోనే బాబుపై తప్పుడు కేసులు**
**చంద్రబాబు విడుదలయ్యే వరకు పోరాటం**
**బాబుతో నేను కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీవీ**



ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధే ధ్యేయంగా మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు పనిచేశారని, అటువంటి వ్యక్తిపై అవినీతి మరక అంటించేందుకు వైసీపీ కుట్ర పన్ని అక్రమంగా అరెస్టు చేశారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఆరోపించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసిస్తూ పట్టణంలోని స్థానిక 3వ వార్డులో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టు తీరును ప్రజలకు వివరించారు. అనంతరం బీవీ మాట్లాడుతూ రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి అనేకమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించారని తెలిపారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేశారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాట పట్టించి మచ్చలేని మహోన్నత నేతగా ప్రజల గుండెల్లో చంద్రబాబు నిలిచిపోయారన్నారు.దేశంలోచంద్రబాబు అంటేనీతికి నిజాయితీకి మారుపేరు అని, అలాంటి వ్యక్తిని అవినీతి అంటగట్టడం దారుణమన్నారు. చంద్రబాబు, లోకేష్‌లను ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓరువలేకపోతున్నారన్నారు. రాక్షస ప్రభుత్వం ఆగడాల నుండి ప్రజలను రక్షించేందుకు, రాష్ట్ర భావితరాల భవిష్యత్తు కోసమే టీడీపీ, జనసేన పార్టీలు కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. మన దేశంతో పాటు ప్రపంచ దేశాలలోని ప్రజల నుంచి పెద్ద ఎత్తున చంద్రబాబుకు మద్దతు ప్రకటిస్తుండటం చంద్రబాబు నిజాయితీకి నిదర్శనమని అన్నారు. న్యాయ పోరాటాల ద్వారానే చంద్రబాబు ఆణిముత్యంలా బయటకు వస్తారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తురేగల్ నజీర్ అహమ్మద్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున ప్రజా ప్రతినిధులు,అధికారులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం లాంటీదని సర్పంచ్ ఈదుల సరోజమ్మ,ఎంపిపి వీరభద్రుడు, జడ్‌పిటిసి లక్ష్మీదేవి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబూలాల్‌పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని మల్లెవేముల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు లాంచనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకగా చేపట్టారన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష లో భాగంగా ఎంఎల్‌హెచ్‌పిలు,ఆరోగ్య,ఆశ కార్యకర్తలు సచివాలయ పరధిలోని మల్లెవేముల, గొట్లూరు,రాజోలి,కలుగోట్లపల్లె గ్రామాలలో ఇంటింటికి వెళ్ళి ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి,వైద్య సేవలు అవసరమైన 300 మందికి టోకన్లు అందజేసారని తెలిపారు. మెరుగైన వైద్యం,శస్త్రచికిత్సలు అవసరమైన వారికి కర్నూలు,నంద్యాల,ప్రొద్దుటూరు తదితర పట్టణాల లోని ప్రభుత్వ,ప్రైవేటు సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలకు సిపార్స్ చేయడం జరుగుతుందని వారు వివరించారు. అనంతరం ఈ ప్రత్యేక వైద్యశిబిరంలో స్త్రీ వ్యాధి నిపుణురాలు రాధికజ్యోతి,ఈఎన్‌టి చంద్రశేఖర్,వైద్యులు అంజలి,శివమోహన్‌లు సచివాలయ పరధిలోని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేసారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార స్టాల్ విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో జేసిఎస్ జిల్లా అధ్యక్షుడు బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, గొట్లూరు జగదీశ్వర్ రెడ్డి ఉపసర్పంచ్ వెంకట సుబ్బారెడ్డి,తహసీల్దారు సుభద్రమ్మ, ఎంపీడీవో మహబూబ్ దౌలా,మండల వైద్యాధికారి ఇమ్రాన్,వైద్యురాలు సుల్తానా,ఈఓపిఆర్డి సుదర్శన్ రావు,పిఆర్‌ఏఈ కొండారెడ్డి, ఎంఈఓ న్యాంతుల్లా,సిఎచ్‌ఓ రమణమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్,విఆర్‌ఓ వెంకటరామిరెడ్డి,హెల్త్ సూపర్‌వైజర్‌లు,ఎంఎల్‌హెచ్‌పిలు,వైసీపీ నాయకులు మల్లారెడ్డి,స్వామిరెడ్డి బాబుల్‌రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి,వైద్య సిబ్బంది, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష సందర్శించిన జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

**కొలిమిగుండ్ల ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని తుమ్మలపెంట అంకిరెడ్డి పల్లె గ్రామాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి హాజరై పరిశీలించిరు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష పథకా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని హాస్పటల్లో దగ్గరికి అనారోగ్యంతో ప్రజలు ఇబ్బంది పడకూడదని గొప్ప సంకల్పంతో రాష్ట్రంలో ఉన్న ప్రజల దగ్గరికి డాక్టర్లు వెళ్లి మెరుగైన వైద్యం అందించాలని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. ప్రజలు అనారోగ్యానికి కాకుండా ఆరోగ్యంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకొని జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి స్పెషల్ డాక్టర్లు సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి సత్యాల్ రెడ్డి గ్రామ నాయకులు బాల దస్తగిరి రెడ్డి కామిని తిమ్మారెడ్డి అధికారులు పాల్గొన్నారు.



## త్వైకాండో పోటీలలో పతకాలు సాధించిన ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు



పతకాలు సాధించిన విద్యార్థుల తో స్కూల్ డైరెక్టర్ జె.కళ్యాణ్ కుమార్ రెడ్డి,ప్రిన్సిపల్ సనత్ కుమార్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లాస్థాయి త్వైకాండో పోటీలో ఎల్ కె ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు స్కూల్ డైరెక్టర్ జే. కళ్యాణ కుమార్ రెడ్డి తెలిపారు. కర్నూల్ స్పోర్ట్స్ అథారిటీ అవుట్ డోర్ స్టేడియంలో మంగళవారం ఉమ్మడి జిల్లాల త్వైకాండో పోటీలు ప్రారంభమయ్యా యి. ఈ పోటీలను కర్నూల్ నగర మేయర్ బివై రామయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ పోటీలలో పట్టణానికి చెంది న ఎల్ కె ఆర్ గోబల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ ను కనబరిచి యెల్లో వన్ అండ్ యెల్లో కేటగిరీలలో 8 మంది విద్యార్థులు పతకాలు సాధించారు.ప్రతిభ కనబరిచి పతకాలు సాధి ంచిన విద్యార్థులు ఎల్ వి.మహదేవ్ రెడ్డి ,బిఆర్ జర్షిత్ నీతు కృష్ణ శ్రీ ,బద్రీనాథ్, వర్ణిక పి.నిర్వాన్, బి. నిక్షిత్, బి. గురుజస్వంతలను పాఠశాల డైరెక్టర్ జే. కళ్యాణ్ కుమార్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ సనత్ కుమార్ మరియు మరియు త్వైకాండో ఉమ్మడి జిల్లాల అసో సియేషన్ కార్యదర్శి మహబూబ్ బాషా అభినందించారు.

# గెలిపిస్తే బాధ్యతగా పనిచేస్తా.. టి.జి భరత్

**-51వ వార్డులో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్న టి.జి భరత్**

**కర్నూలు,మేజర్ న్యూస్ :** కర్నూలు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే బాధ్యతగా పనిచేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జీ టిజి భరత్ అన్నారు. కర్నూలును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమేతన లక్ష్యమన్నారు. నగరంలోని వార్డుల్లో చాలా సమస్యలు ఉన్నాయని చెప్పారు. పబ్లిక్ టాయిలెట్స్ వద్ద నిర్వహణ సరిగ్గా లేదని స్థానికులు మొరపెట్టుకున్నారని చెప్పారు. విద్యుత్ స్తంభాల సమస్య ఏవార్డుకు వెళ్లినా చెబుతున్నారని భరత్ తెలిపారు. సమాజానికి మేలు చేసే నాయకులు ఎవరో గుర్తించి ఎన్నికల సమయంలో ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకువచ్చి ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల సమయంలో ప్రజలు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సర్టిఫికేట్ అందిస్తున్నట్లు చెప్పారు. నగరంలోని 51వ వార్డు పరిధిలోని గౌలి గేరిలో ఆయన ఆయన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో



వార్డులో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న టిజి భరత్

భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. మహిళలు, యువత, వృద్దులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీనే గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గణేష్, రామకృష్ణ, శీను, పాల్ రాజ్, విశ్వనాథ్, గోపినాథ్, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విమర్శలుమాని అభివృద్ధి చేయండి..బిజెపి తాలూకా ఇంచార్జ్ భూమా కిషోర్ రెడ్డి



మద్దూరులో నీటి కుంటలు చూపిస్తున్న ఆళ్లగడ్డ బిజెపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అభివృద్ధి చేసి ఎదుటి వ్యక్తులను విమర్శించాలని ఆళ్లగడ్డ నియోజకవర్గ బిజెపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మద్దూరు గ్రామంలో పల్లెనిద్ర లో భాగంగా గ్రామంలోని పురవీధుల గుండా తిరుగుతూ సమస్యలను భూమా కిషోర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలోజాతీయ రహదారులు మినహా ఎమ్మెల్యేగా గెలిచి ఏమి అభివృద్ధి చేశారని సూటిగా ప్రశ్నించారు. సమస్యలున్న గ్రామాల్లో తిరిగి అభివృద్ధి చేయాలని సూచించారు. మద్దూరు గ్రామంలోని దళితవాడలో పారిశుధ్యం పేరుకుపోయినది గడపగడపలో ఆయనకు కనపడలేదని అని ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉండి మీరు అభివృద్ధి చేసి ఉంటే మేము ఎందుకు విమర్శిస్తామన్నారు. అభివృద్ధి లేదు కాబట్టే మద్దూరు గ్రామంలోని దళితవాడలో నీరు నిల్వ అయి మురుగు వాసన వస్తుంటే కనిపించడం లేదన్నారు. వీటిని మాట్లాడితే మావి విమర్శల అని ప్రశ్నించారు.గ్రామాలు అంధకారంలో ఉండేది కనపడలేదా అన్నారు. తన వెంట ఉన్న వారితో నాలుగు మాటలు చెప్పి తనపై విమర్శలుచేయడం సబబు కాదని ఆ మాటలు చెప్పే వ్యక్తులు కూడా అలాంటి వారే అన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి ముఖాముఖి చర్చకు నేను సిద్ధమన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చేసి ఉంటే మీరు ముఖాముఖి చర్చకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధిగా గ్రామాల్లో ఉండే సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేయాలని హితోపలికారు. ఈ కార్యక్రమంలో మద్దూరు నాయకుల లక్ష్మీనారాయణ, రామనాథరెడ్డి, హరిచంద్ర రెడ్డి, పుల్లయ్య, అంబటి మహేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కాటసాని వెంకటేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి దామోదర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విక్రమ్ నరసింహారెడ్డి జెసిబి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి సేవలను అందించాలి

**– 30నుంచి 100 పడకల స్థాయి వరకు పెంచుతాం**

**– బాబు అరెస్ట్‌పై సానుభూతి రాదు – ఎమ్మెల్యే శిల్పా**

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం రోగుల నుంచి డబ్బులు జలగ ల్లా పీడిస్తున్నారని ప్రభుత్వ డాక్టర్లుకు ప్రజలకు మంచి సేవలు అందించి దేవుడిగా కీర్తించబడాలని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆసుపత్రి ప్రాంగణంలో రూ. 6.10 కోట్లు నాబార్డు 14వ నిధులతో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యేలు పాలన చేసినా ఈ రోజు వరకు అత్యాధునిక వసతులతో ఇలాంటి ఆసుపత్రులు కట్టించిన పాపాన పోలేదన్నారు. వేల్పనూరులో 25 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆసుపత్రిని ఇంత వరకు ప్రారంభించలేకపోయారన్నారు. నియోజకవర్గంలో రూ. 16 కోట్లతో ఆసుపత్రులను నిర్మిస్తున్నామన్నారు. ఇది అభివృద్ధి కాదా అన్నారు. జగన్ ఆసుపత్రుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, ఆరోగ్య శ్రీ క్రింద గతంలో 1048 రోగాలకు చికిత్స అందించేవారని, దాన్ని ఇప్పుడు 3800 రోగులకు చికిత్స అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పుడు ప్రారంభించిన 30 పడకల నుంచి 100 పడకల వరకు పెంచేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఆసుపత్రికి కమిటిని ఏర్పాటు చేసి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. చంద్రబాబు అరెస్ట్‌తో సానుభూతి వస్తుందని టీడీపీ వారు కలలు కంటున్నారని, 36 కేసుల్లో ముద్దాయిలుగా ఉండి కోర్టు స్టేలతో తిరుగుతూ ప్రజలను అబద్దాలతో మభ్య పెడుతున్నారని, ప్రజల్లో సానుభూతి ఎలా వ స్తుంద న్నార ు. ఆసుపత్రిలో మార్చురీకిరూ. 10 లక్షలు, రోగులకు భోజన వసతి కొరకు షెడ్, మినరల్ వాటర్ ప్లాంట్‌కు చర్యలు తీసుకుంటామన్నారు. మందుబాబులు ఆసుపత్రిలో సంచ రించకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. నెలకు ఒకసారి ఆసుపత్రిని తనిఖీ చేసి మంచి అందించేలా చర్యలు తీసుకుంటానన్నారు.



ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

**విలేఖరులకు ఎమ్మెల్యే వార్నింగ్ :** ఆసుపత్రిలో పందులు తిరుగుతున్నాయని, దోమలు ఉన్నాయని, అది బాగా లేదు ఇది బాగాలేదని ఇలాంటి వార్తలు రాసి డాక్టర్లను భయాందోళనకు గురి చేయవద్దని చెప్పడం ఒక వార్నింగ్‌లాగా చెప్పడంపై పలువురు చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకట రమణ, ఎంపీడీవో అమానుల్లా, మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల కృష్ణ, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి సర్పంచ్ జైపాల్, మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, మదీనా షంసీర్ ఆలి, సులేమాన్, రామమోహన్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు



**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆళ్లగడ్డలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు బాబు గారికి తోడుగా మేము సైతం అంటూ మంగళవారం సిరివెళ్ల పట్టణ టిడిపి నాయకులు రిలే నిరాహార దీక్ష లో కూర్చున్నారు. ఈ సందర్భంగా సిరివెళ్ల టిడిపి మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు యామ గుర్రప్ప, సూర రామ, పిపి లింగమయ్య తదితరులు మాట్లాడుతూ తమ నాయకుడు చంద్రబాబు కేసులకు భయపడే వ్యక్తి కాదని.. కడిగిన ముత్యంలా జైలు నుంచి బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ పసుల నరేంద్ర, సజ్జల లింగమయ్య, యామా శ్రీకాంత్, గోవర్ధన్, రాజేష్, గోపాల్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# బలిజ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబుతో నేను బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టీడీపీ బలిజ సంఘం ఆధ్వర్యంలో సామూహిక రిలేనిరాహారదీక్షను నిర్వహించారు. దీక్ష అనంతరం వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమిపజేశారు. వీళ్ల దీక్షకు సంఘీభావంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి దీక్షలో పాల్గొన్నారు.



నిరాహారదీక్ష దృశ్యం

## శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు స్టేట్ వాలీబాల్ జట్టుకు ఎంపిక



ఎంపికైన విద్యార్థినీలు

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** అక్టోబర్ 2న కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో జరిగిన బాలిక స్టేట్ వాలీబాల్ ఎంపిక ప్రక్రియలో శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు గౌరిప్రియా, ఐశ్వర్యలు అండర్-16 బాలికల స్టేట్ వాలీబాల్ జట్టుకు ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన జట్టు గుంటూరులో అక్టోబర్ 6న స్టేట్ వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారు. తమ పాఠశాల విద్యార్థి విద్యార్థినీలు రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అథేరా కృష్ణన్ వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాల కో-ఆర్డినేటర్ రమణ మాట్లాడుతూ, తమ పాఠశాల విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో ప్రతిభ కనపర్చడానికి తమ పాఠశాల కరికులం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బోదనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజా ఆరోగ్యం పదిలం

**– ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ; ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి**

**– కౌతాళంలో జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**



మాట్లాడుతున్న అధికారులు, పక్కన మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, అధికారులు

**కౌతాళం, మేజర్‌న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురోతో ప్రజా ఆరోగ్యం పదిలమని, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండలకేంద్రమైన కౌతాళంలోని సచివాలయం-03 పరిధిలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల కోసం ఆరోగ్యశ్రీ ద్వారా వందల సంఖ్యలో జబ్బులకు ఉచితంగా చికిత్సలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలకు అందుబాటులో వైద్యులు ఉంటారని, ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించి చికిత్సలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ లబ్ధి పొందుతున్నారన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తనదృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.ఎంపీపీ అమరేష్, జెడ్పీటీసీ రాధాప్రియదర్శిని, ఎంపీడీఓ సుబ్బరాజు, తహసీల్దార్, ఆయాశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

# నంద్యాల సమస్య పవన్ దృష్టికి

**– బాధితులకు అండగా నిలవాలని జనసేనాని పిలుపు**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా కేంద్రంలోని బొగ్గులైన్ సమస్యను నంద్యాల జనసేన నాయకులు పిడతల సుధాకర్, పబ్బతి రవి, సందీప్, సాయిలు జనసేనాని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్ళారు. మచిలీపట్నం పర్యటనలో ఉన్న పవన్ కళ్యాణ్‌ను బాధితులు కలిశారు. నంద్యాలలో బొగ్గులైన్ వాసులపై అభివృద్ధి పేరుతో గృహాల తొలగింపు అంశాన్ని ఆయనకు వివరించారు. స్పందించిన పవన్ కళ్యాణ్ వైఎస్సార్‌సీపీ నేత స్థలం కోసం పేదల గృహాలు తొలగించడం దారుణమని అన్నట్లు సుధాకర్ తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన తర్వాత అభివృద్ధి చేపట్టాలని ప్రభుత్వానికి సూచించినట్లు తెలిపారు. ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని చెప్పినట్లు తెలిపారు. సమస్యను తన దృష్టికి తీసుకొని వచ్చిన జన సైనికులను అభినందించారు. బాధితులకు అండగా నిలవాలని కోరారు.

సూర్య



## అందరూ కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయండి

### టిడిపి సీనియర్ నాయకులు గౌరువెంకటరెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామానికి చెందినా టీడీపీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వర్లు ఆహ్వానం మేరకు సుంకులమ్మ తల్లి విందు కార్యక్రమానికి నంద్యాల పార్లమెంట్ జిల్లా మాజీ అధ్యక్షులు మరియు నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గౌరువెంకటరెడ్డి హాజరయ్యారు. పార్టీ కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, ఉలిందకొండ గ్రామ సీనియర్ నాయకులు రంగస్వామిరెడ్డి, ఇ.వి రమణ, ఇద్దం శ్రీకాంత్, కరీం, మోటో వెంకటేశ్వర్లు, దొడ్డిపాడుబాషా, పెద్దటెకురు వెంకటప్ప, బొల్లారం పి.వి రమణరెడ్డి, లక్ష్మీపురం కళ్యాణ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శనగ విత్తనాలు పంపిణీ

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలంలో 2023 రబీ పంట సంవత్సరానికి గాను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం వారు 350 క్వింటాళ్ల జెజి11 పప్పు శనగ విత్తనాలను పంపిణీ చేశారు. అయితే ఈ శనగ విత్తనాలు 40 శాతం సబ్సీడిపై రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయ అధికారి ప్రసాద్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక క్వింటా శనగల పూర్తి ధర రూ.8100లు కాగా 40 శాతం సబ్సీడితో రూ.3240లు పోగా మిగిలిన 60 శాతానికి రైతు తన వాటాగా చెల్లించాల్సింది రూ.4860లు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. శనగ విత్తనాల ప్యాకింగ్ సైజ్ 20 కేజీలు అందజేయడం జరుగుతుందని అన్నారు. నంద్యాల మండలానికి సంబంధించి మిట్నాలకు 100 క్వింటాళ్లు, పులిమద్దికి 80, భీమవరానికి 50, ఊడుమాల్పురానికి 30, , పోలూరు, పొన్నాపురం, రాయమాల్పురం, పుసులూరులకు 20 క్వింటాళ్లు, అయ్యలూరు, చాపిరేవులకు 5 క్వింటాళ్ల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. శనగ విత్తనాలు కావాల్సిన రైతులు మీ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకునే సమయంలో తమ వెంట పొలం పాసు పుస్తకాలు, ఆధార్‌కార్డు, ఆధార్‌కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబరు గల ఫోన్ తీసుకెళ్లాలని తెలిపారు.

## అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### - ఏఓ నాగేశ్వర్‌రెడ్డి



ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న నాగేశ్వర్‌రెడ్డి

**మహానంది, మేజర్‌న్యూస్ :** రైతులకు ఎరువులు, పురుగుల మందులను అధిక ధరలకు విక్రయిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి షాపుల యజమానులను హెచ్చరించారు. మంగళవారం మండలంలోని గాజులపల్లె ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. నిల్వలను పరిశీలించారు. షాపుల యజమానులకు సూచనలు జారీ చేశారు. బస్తా పై ఉన్న ఎమ్మార్పీ ధరలకే రైతులకు ఎరువులు అందించాలని అధిక ధరలకు విక్రయిస్తే నియంత్రణా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుని లైసెన్స్‌లు సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ-పాస్ మిషన్ ద్వారానే రైతులకు ఎరువులు విక్రయించాలని అన్నారు. రైతు కొన్న ఎరువులు, మందులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. ఎరువుల ధరలను ఏరోజుకు ఆరోజు సూచించే విధంగా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని అన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు. పంట నమోదు చేసుకున్న రైతు ఈకెవైసి చేయించుకోవడం తప్పదని కేవలం రెండు మూడు రోజుల సమయం మాత్రమే ఉంటుందని తెలిపారు. బయోమెట్రిక్ ద్వారా ఈకెవైసి చేయించుకోవాలని అన్నారు.

## జగనన్న సురక్షతో ప్రతి పేదవాడికీ ఉచిత వైద్యం



జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ

**నంద్యాలరూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మున్సిపల్ పరిధిలోని మూలసాగరంలో ఉన్న ఎంఎస్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ముస్లిం మైనారిటీ రాష్ట్ర సలహాదారుడు హబీబుల్లాలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమని ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్న వారికి జగనన్న సురక్ష ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జగనన్న సురక్షతో ప్రతి పేదవాడికి ఉచిత వైద్య అందుతుందన్నారు. ఈకార్యక్రమాన్ని ఐదు దశలుగా నిర్వహిస్తున్నామని చెప్పారు. పట్టణంలోని వైయస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్, గ్రామంలోని విలేజ్ క్లినిక్‌లో భాగంగా ఆశా వర్కర్లు, వాలంటీర్లు మమేకమై ప్రతి ఇంటిని జల్లెడపట్టి సర్వే చేసి ప్రతి ఇంట్లో బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు చేస్తారని వివరించారు. అవసరాన్ని బట్టి యూరిన్ మలేరియా, డెంగ్యూ, కఫం పరీక్షలు కూడా చేస్తారని తెలిపారు. ఇలా 7 రకాల పరీక్షలు నిర్వహించి ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై ఒక నివేదిక ఇచ్చి ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎలా వినియోగించుకోవాలో ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేసుకొనేలా అవగాహన కల్పిస్తారన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనత నివారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి మందులు ఇవ్వడమే కాకుడా మ్యాపింగ్ చేసి పోషకాహారాన్ని ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మాబున్నీసా, సునీత, కమిషనర్ రవిచంద్రరెడ్డి, వైస్ చైర్మన్లు శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్లు అనురాధ, మనోరంజని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలి : ఎమ్మెల్యే శిల్పా

### - కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా

### -శాశ్వత భూపరిష్కారం కోసమే ఈ భూసర్వే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో వైద్యరంగానికి పెద్దపీత వేసిందని, ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చే బాధ్యత వైద్యులపై ఉందని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో రూ.3.90 కోట్లతో నిర్మించిన కమ్యునిటి హెల్త్‌సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శిల్పా హాజరై ప్రారంభించగా డాక్టర్ రాయుడు వైద్యులు, సిబ్బందితో కలిసి శిల్పాకు ఘనస్వాగతం పలికి గజమాలతో సన్మానించారు. అలాగే మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శిల్పాకు గ్రామ నాయకులు మద్దిగపు పుల్లారెడ్డి, లక్ష్మిరెడ్డిలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శిల్పా మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలనే నాడు మహానేత వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకానికి శ్రీకారం చుట్టారని, తండ్రిబాటలోనే నాడు ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని అన్నారు. ఆత్మకూరు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్నివసతులతో వైద్యశాలను నిర్మించడం జరిగిందని అన్నారు. రోగులపట్ల నిర్లక్ష్యం వహించకుండా స్పందించి అంకిత భావంతో విధులు నిర్వహించి వైద్య వృత్తిక ఖ్యాతి తీసుకరావాలని అన్నారు. భూసమస్యలను పరిష్కరించేందుకు జగన్ ఈ భూసర్వేకు శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామాల్లోని రైతులు భూసమస్యలు పరిష్కారం కాక సతమతమవుతున్నారని, రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని జగన్ భూసర్వేను పకడ్బందిగా చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు అధికారులను సంప్రదించి భూహక్కు పత్రాలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శిల్పాను సన్మానిస్తున్న ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, సిబ్బంది

## పౌష్టికాహారం తీసుకోండి.. ఆరోగ్యంగా ఉండండి



పౌష్టికాహారం స్టాల్‌ను ఏర్పాటు చేసిన దృశ్యం

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వర్ణలత పేర్కొన్నారు. శిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసినటువంటి ఆరోగ్య సురక్షలో భాగంగా పౌష్టికాహార స్టాల్‌ను ఏర్పాటు చేసి వాటిపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వర్ణలత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలు, గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అలాగే పుట్టిన పిల్లవాడికి తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

### అసత్యపు ఆరోపణలు...

## రెచ్చగొట్టే వైఖరి మానుకోవాలి : ఎమ్మెల్యే

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల తెలుగుదేశం నాయకులు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తన రాజకీయ లబ్ధి కోసం బొగ్గులైన్ ప్రాంతంలోని పేద ప్రజలను అడ్డుపెట్టుకుని మభ్యపెట్టే మోసపు మాటలతో అసత్యపు ఆరోపణలు చేస్తూ రెచ్చగొట్టే వైఖరి మానుకోవాలని వాస్తవాలు తెలిసి కూడా తెలియనట్లు నటించడం సరికాదని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బొగ్గులైన్ ప్రాంతంలో రోడ్ల విస్తరణ కొరకు చేపడుతున్న చర్యల్లో భాగంగా ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆరికి ముందుగా ఇళ్ళ పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదకు సొంతింటి కలను నెరవేర్చేందుకు వైయస్సార్‌సీపీ ప్రభుత్వం 525మందికి ఇళ్ళ పట్టాలను ప్రభుత్వ అధికారుల సమక్షంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. అయితే టీడీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి బొగ్గలైన్ ప్రాంతంలోని ప్రజల వద్దకు వెళ్లి ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసిన స్థలాలపై కోర్టులకు వెళ్లారని వారికి అబద్ధపు మాటలు చెబుతూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారన్నారు. రాజకీయ లబ్ధి కోసం యన చేస్తున్న ప్రయత్నం అన్నారు. గాంధీనగర్ ప్రాంతంలో నాడు రూ.15లక్షలతో మాజీ ఎంపి ఎస్పీవైరెడ్డి, రూ.25లక్షలతో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సొంత నిధులతో పేదలకు ఇళ్ళ స్థలాలను పంపిణీ చేయడం కోసం స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. పేదలకు ఇచ్చే ఇళ్ళ స్థలాలపై కోర్టుకు వెళ్లింది టీడీపీ వారు కాదా అని ప్రశ్నించారు. రాజకీయం చేసేందుకు ప్రయత్నించిన మాజీ మంత్రి ఫరూక్‌కు మహిళలు మాట్లాడిన మాటలతో చుక్కెదురైందన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

అక్కడి మహిళలు ఫరూక్‌ను అడ్డుకొని మాట్లాడుతూ తమకు పంపిణీ చేయాల్సిన ఇళ్ళ స్థలాలపై కోర్టుకు వెళ్లింది మీరు కాదా అని సూటిగా ప్రశ్నించారని ఇది నిం కాదా ఈవిషయంపై మాజీ మంత్రి ఫరూక్ సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే కోరారు. పేద ప్రజలకు 5500ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తుంటే టీడీపీ కోర్టులకు వెళ్లారని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేసి అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. అయితే సీఎం జగన్ చొరవతో కోర్టులో గెలిచామన్నారు. ఆ ప్రాంతంలో 3006మందికి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాల రాదని అబద్ధపు ప్రచారాలు చేశారని నేడు మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేసుకుని అడ్మిషన్లు చేపట్టామని తరగతులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. ప్రజల సంక్షేమం కోసం తాము పాడుపడుతుంటే కోర్టులకు వెళ్లడం మీకు పరిపాటి అయిందని అన్నారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి పనులు చేస్తుంటే జీర్ణించుకోలక అనవసరపు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాజకీయం కోసం ప్రజలను మభ్యపెట్టే విధానాలు మానుకోవాలని తెలుగుదేశం నాయకులకు హితవు పలికారు. ఈసమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత పాల్గొన్నారు.

జగన్ దుర్మార్గపు పాలన

# పతనమవ్వడం ఖాయం

- రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది....
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి, టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** సీఎం జగన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం దుర్మార్గపు పాలన కొనసాగుతుందని, త్వరలో పతనం కావడం ఖాయమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం మంత్రాలయంలో టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవ ర్గంలో వాల్మీకులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. అనంతరం వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. దీక్ష శిభిరం నుండి మఠంలోని శ్రీరామునికి పూజలు చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ దీక్ష శిభిరానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగన్ ప్రజా సమస్యలను తీరుస్తాడని, ప్రజలు అధికారం ఇస్తే ప్రతిపక్ష నాయకుల దొంగ అక్రమ కేసులు బనాయించడం వంటి పనులు చేస్తున్నారని ఆరోపించారు. మచ్చలేని నాయకుడు చంద్రబాబుపై ఆధారాలు లేకుండా దొంగను అరెస్టు చేసినట్లు, రాత్రి వేళ అరెస్టు చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

అక్రమ కేసులు పెడితే టీడీపీ క్యాడర్ భయపడి పతనమవుతుందని ప్రణాళిక రచించారు. కానీ ప్రతి టీడీపీ కార్యకర్త సైనికుడిలా పోరాటాలు చేస్తున్నారన్నారు. వైసీపీ భూస్థాపితం కావడం ఖాయమని, భారతదేశంలో విజన్ ఉన్న నాయకుడని, సమర్ధవంత నాయకుడు చంద్రబాబేనని కొనియాడారు. అలాగే జగన్ రెడ్డి వాల్మీకుల ద్రోహి అని, అధికారంలోకి వచ్చిన వెంటనే వాల్మీకులను ఎస్టీలో చేరుస్తానని హామీ ఇచ్చి హామీ నేరవేర్చడం లేదన్నారు. 2024లో టీడీపీ అధికారం



దీక్షలో మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

రావడం ఖాయమని, మంత్రాలయంలో తిక్కారెడ్డి గెలుస్తాడని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మండల కన్వీనర్ పన్నాగ వెంకటేష్, నాయకులు రమాకాంత్‌రెడ్డి, బసలదొడ్డి ఈరన్న, జ్ఞానేష్, అమర్‌నాథ్‌రెడ్డి, వక్రాణి వెంకటేష్, చావిడి వెంకటేష్, చిలకలడోన హనుమంతు, ఆశోక్ రెడ్డి, ఏల్లారెడ్డి, మారెప్ప, ఏబు, అబ్దుల్, పవన్ కుమార్, సూగూరు భాస్కర్‌రెడ్డి, పవన్ కుమార్, మేకల నరసింహులు, చిదానంద, సల్మాన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కోసం మేము సైతం అన్న ప్రజాప్రతినిధులు



బాబు కోసం రిలే దీక్షలో పాల్గొన్న తెదేపా ప్రజాప్రతినిధులు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెదేపా సర్పంచులు,ఎంపిటిసిలు చేపట్టిన 23వ రిలేదీక్షలో ఆలూరు టిడిపి ఇంచార్జి మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ పాల్గొని మద్దతు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ఎటువంటి తప్పు చేయకున్నా కేవలం రాజకీయ కక్ష్యతో కుట్రలు పన్ని అరెస్టు చేశారన్నారు.చంద్రబాబు కోసం దేశంలో ఉన్న ఐటి ఉద్యోగులు,ఇతర పార్టీల నాయకులు తమ గళాన్ని గొంతెత్తి చెబుతున్నా ఇంతవరకు ప్రభుత్వంనకు చీమ కుట్టినట్లు లేదని కేవలం జైల్లో ఉంచడమే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం కనుసన్నల్లో అధికారులు నడుచు కుంటున్నారని అన్నారు. రెండేళ్ల ముందు కేసు నమోదు చేసిన అధికారులు అందరిని అరెస్టు చేసి బయటికి వచ్చిన తర్వాత బాబు ప్రమేయం ఉందంటూ రాత్రికి రాత్రి అరెస్టు చేశారని మన పోలీసులకు ఎంపిని అరెస్టు చేసే శక్తి లేకున్నా మాజీ సిఎంను అరెస్టు చేసే సత్తా ఉందన్నారు. కార్యక్రమంలో తెదేపాఎంపిటిసిలు శ్రీవిద్యారఘురెడ్డి, పద్మావతమ్మ, చిన్నా యాదవ్, రహంతుల్లా,రమేష్,ˇ తంగరడోణ నరసన్న, పల్లెదొడ్డి తిమ్మప్ప, సర్పంచ్ అరుణాదేవి, యల్లప్ప, మోహన్‌రాజ్, రాజశేఖర్, దేవేంద్ర, రవి, అంజినయ్య, కొండా పురుషోత్తం, శేషప్ప, రఘురెడ్డి, మాజీ ఎంపిపి కృష్ణయాదవ్, పాల్‌రెడ్డి, మురళిరెడ్డి, నరసప్ప, నారాయణ, ముద్దరంగయ్య, నాగరాజు, విష్ణురెడ్డి, రాముయాదవ్, మండల కన్వీనర్లు అశోక్ యాదవ్, విజయభాస్కర్‌గౌడు, పరమారెడ్డి, నాయకులు మలకన్న, సవారి,ˇ వారిరెడ్డి, బెంగుళూరు కిషోర్, దేవేంద్ర, మల్లప్ప, బెట్టింగ్‌రాజులు పాల్గొన్నారు.

# రైతులకు శనగ విత్తనాలు పంపిణీ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాతన గ్రామంలో మంగళవారం రైతుకలు సబ్సిడీపై సెనగ విత్తనాలను ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో రైతులు విత్తనాల కోసం పట్టణాలకు వెళ్లి అనేక ఇబ్బందులు పడేవారన్నారు. అయితే ప్రస్తుతం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత రబీ సీజన్ కావడంతో నల్లరేగడి పొలాల్లో సెనగ పంట సాగు చేసేందుకు రైతులకు రాయితీపై సెనగ విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు రాతన మోహన్‌రెడ్డి, ఎర్రగుడి రామచంద్రారెడ్డి, జిట్టా నగేష్, నాగభూషణ్‌రెడ్డి, శభాష్‌పురం రాఘవరెడ్డి, లింగనేనిదొడ్డి గిడ్డయ్య, మైనార్టీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ టిఎండిహుసేని, మండల కో-ఆప్షన్ సభ్యులు చాంద్‌బాష, సర్పంచ్ రాజప్ప, విద్యాకమిటీ చైర్మన్ కోదండ, వ్యవసాయాధికారి పవన్‌కుమార్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

# పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష

## ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం నియోజకవర్గ పరిధి కల్లూరు అర్బన్ శరీన్ నగర్ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్యెల్యే వైకా పా నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి నగర మేయర్ బీవై.రామయ్య,నగర కమీషనర్ భార్గవ్ తేజ ప్రారంభించారు. వైద్య పరీక్షలను ఎమ్మెల్యే కాటసాని దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాశపోగు జయరాముడు, సంగాల సుదర్శన్ రెడ్డి, మిద్దె చిట్టెమ్మ, వైసీపీ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించండి

- జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి
- బండిఆత్మకూరు పోలీసుస్టేషన్ ఆకస్మిక తనిఖీ

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలని గంజాయి, మాదకద్రవ్యాలు, అక్రమ మద్యం రవాణాపై చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి బండిఆత్మకూరు పోలీసు స్టేషన్ సిబ్బందికి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం బండిఆత్మకూరు పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే అర్జీదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్‌లో పెండింగ్ కేసుల క్రైమ్ రికార్డులను కోర్టు డిస్పోజల్ కేసుల గురించి పరిశీలించారు. మండలంలోని అనుమానస్పద మరణాలు, వరకట్న కేసులు, హ త్య, లైంగిక వేధింపులు, ఎస్సీ, ఎస్టీ కేసులపై అప్రమత్తంగా ఉండాలని ఫోక్సో చట్టంపై పలు సూచనలు చేశారు. అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించేలా సూచనలు చేశారు. గ్రామాల్లో



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

నిఘా పెంచాలని రౌడీషీటర్లు, అనుమానస్పద వ్యక్తులు, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. గ్రామాల్లో మహిళా పోలీసులు మద్యం, గుట్కా, నాటుసారా స్థావరాలపై పోలీసు ఉన్నతాధికారులకు అందించాలని సూచించారు. పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు జిల్లా ఎస్పీకి బండిఆత్మకూరు ఎస్సై మల్లికార్జున, పోలీసు సిబ్బంది గౌరవ వందనాన్ని అందజేశారు. వీరితో పాటు నంద్యాల రూరల్ సిఐ రవీంద్ర, ఎస్సై మల్లికార్జున, ఏఎస్సై వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు ఉన్నారు.

# పేదల సంక్షేమం ధ్యేయంగా వైసీపీ పాలన

## ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ (నందవరం ) :** రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు అందించి ఆర్ధికంగా ఆదుకొంటున్న ఘనత మన ముఖ్యమంత్రి వై ఎస్ జగనన్న కే దక్కుతుంది అని నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఎమ్మిగ నూరు నియోజకవర్గ నందవరం మండలంలోని గురుజాల గ్రామంలో నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్ని ఆర్థిక అడ్డంకులు వచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తున్నారని కొనియాడారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దారని, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి గ్రామంలోనే విత్తనాలు, ఎరువులు, రసాయన మందులు, వ్యవసాయ సామగ్రి అందిస్తున్నారని వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వేంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, సర్పంచ్, కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలెంటర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అనాధ చిన్నారులకు ఆర్థిక సహాయం



**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** హాలహర్వి మండలంలోని బాపురం గ్రామం నందు నివాసముంటున్న మంజు నాథ్ ,శారదమ్మ దంపతు లుకు ఇద్దరు పిల్లలు. దురదృష్టవశాత్తు మంజు నాథ్ పది సంవత్సరాల క్రితం మరణించడం జరిగింది. అప్పటినుండి భార్య కూలీ పనిచేసుకుంటూ ఇద్దరు పిల్లలు అనగా గణేష్ ,పూజలను ప్రభుత్వ పాఠశాల నందు చదివించింది.ఆమె కూడా 10 రోజుల క్రితం ఉన్నట్టుండిగా బ్రెయిన్ స్ట్రోక్ తో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మరణించింది. తల్లి మరియు తండ్రి మరణించడంతో ఇద్దరు పిల్లలు అనాధలుగా అయిపోయినారు. విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర నాయకులు, కర్నూలు జిల్లా %జీజూ% కోర్డినేటర్ తెర్నకల్ సురేంద్రరెడ్డి సహాయం చేయాలన్న సంకల్పంతో పూజ, గణేష్ లకు పెద్ద మనసుతో 10,000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. అదే విదంగా అమ్మాయి పూజ కు కస్తూరిబాఇగాంధీ రెసిడెన్సియల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ వరకు చదువు కోవడానికి అబ్బాయి గణేష్ కు ప్రైవేట్ ఫౌండేషన్ ద్వారా చదువుకు ఏర్పాటు చేయడం జరిగింది. గణేష్,పూజలను వారి పెద్ద నాన్న,గ్రామ ప్రజలు వారం తరువాత పాఠశాలకు పంపిస్తామని తెలియజేసారు. అలాగే పిల్లలను ఆదుకున్న సురేంద్ర రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో శేషాద్రి రెడ్డి, వాల్మీకి రాఘవేంద్ర,కురువ వీరన్న,పులి, నరేష్,రామనాయుడు, పద్మనాభం, అశోక్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ప్రయాణీకులకు లక్కీ డిప్ బహుమతులు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలు-లద్దగిరి రూట్‌లో గిఫ్ట్ స్కీమ్ కర్నూలు-2డిపో అధి కారులు ప్రారంభించారు. ఆ రూట్‌లో బస్సు ఎక్కిన ప్రయాణీకులు టికెట్ వెనుక వారి పేరు, ఫోన్‌నెంబరు రాసి బాక్స్‌లో వేశారు. ఈ లక్కీడిప్‌ను మంగళవారం నిర్వహించారు. డిపో మేనే జర్ సర్దార్ హుసేన్ లక్కీడిప్ విజేతలను ప్రకటించారు. శ్రీధరమూర్తియాదవ్, రేష్మబేగం, సుహా నా బహుమతులు గెలుచుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది పాల్గొన్నారు.



లక్కీడ్రా నిర్వహిస్తున్న దృశ్యం

# తెదేపా శ్రేణులు డైవర్షన్ పాలిటిక్స్ ఉచ్చులో పడొద్దు... టి.జి భరత్

**-ఓట్లను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోండి**
**-ప్రజల్లోకి వెళ్లి పార్టీ కార్యక్రమాలు కొనసాగించాలి**
**-రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడిన టి.జి భరత్**



రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న టీజీ .భరత్

**కర్నూలు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో జరుగుతున్న డైవర్షన్ పాలిటిక్స్ ఉచ్చులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పడొద్దని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ జరుగుతున్నాయని చంద్రబాబు నాయుడు అరెస్టయినప్పటి నుండీ తాను చెబుతూనే ఉన్నానన్నారు. అందుకు నిదర్శనంగానే చాలా మంది ఓట్లు తొలగించబడ్డాయన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు, సమస్యలను పక్కదారి పట్టించేందుకే చంద్రబాబు అరెస్టు జరిగిందన్నారు. తమ వెరిఫికేషన్ లో తొలగించాయని తేలిన ఓట్లనన్నింటినీ మళ్లీ నమోదు చేయిస్తున్నట్లు తెలిపారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ముందుగా ఓట్లను చెక్ చేసుకోవాలని, తమకు చెందిన వారివి కూడా పరిశీలించాలని కోరారు. తమకున్న సమయంలోనే ఓట్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో దీక్షలు, నిరసనల వరకే పరిమితం అవ్వకుండా ప్రజల్లోకెళ్లి అరెస్టు గురించి వివరించడం, రాష్ట్రంలో ఉన్న సమస్యలను తెలపడం, తెదేపా మేనిఫెస్టో గురించి చెప్పి.. బాబు ష్యూరిటీ బాండ్ పేపర్లను అందజేయడం వంటి కార్యక్రమాలన్నీ రోజూ చేయాలని స్పష్టం చేశారు. లేదంటే ఈ డైవర్షన్ పాలిటిక్స్ ఉచ్చులోమనమంతా పడిపోయినట్లేనని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. చంద్రబాబు అరెస్టుతో పెద్ద పెద్ద కంపెనీలు ఏపీకి వచ్చి పెట్టుబడులు పెట్టాలంటే భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కార్పొరేటర్ పరమేష్, నేతలు నాగ వీరాంజనేయులు, ఊట్ల రమేష్, ఆనంద్ రాజు, ఇబ్రహీం, సత్రం రామక్రుష్ణుడు, చెన్న, పాల్ రాజ్, ప్రభాకర్, నగర మహిళా కమిటీ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గులైన్ వాసులకు కలెక్టర్ హామీ

**– కలెక్టర్‌తో మాట్లాడిన భూమా – అండగా నిలబడిన భూమాకు జేజేలు**



కలెక్టర్‌తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రోడ్డు విస్తరణలో భాగంగా పట్టణంలోని బొగ్గులైన్ ప్రాంతంలో ఉన్న పేద ప్రజల గుడిసెలను తొలగిస్తుండగా తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నిర్వాసితులకు అండగా నిలిచారు. ఈవిషయాన్ని మంగళవారం కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్‌కు భూమా బ్రహ్మానందరెడ్డి వివరించారు. ఇందులో భాగంగా బొగ్గులైన్ వాసులకు అన్ని వసతులు కల్పించాకే ఇళ్లు ఖాళీ చేయిస్తామని కలెక్టర్ హామీనిచ్చారు. పట్టాలు ఇచ్చినా అక్కడ పొసెషన్ వేరే వారు ఉన్నారని మరికొన్ని కోర్టులో ఉన్నాయని నివాస ప్రాంతానికి వెళ్లడానికి రోడ్డు కూడా లేదని ఈ పరిస్థితిలో అక్కడికి బాధితులు వెళ్లి నివాసం ఎలా ఉండగలరని భూమా ప్రశ్నించారు బాధితుల సమస్యను భూమా ద్వారా విన్న కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. బాధితులకు పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించి రహదారి ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా భూమా మాట్లాడుతూ అందరికీ పట్టాలు ఇస్తారని స్థలాలు చూపించిన తరువాతే ఖాళీ చేయిస్తానని భూమా బాధితులకు భరోసా ఇచ్చారు. స్థలాల్లో ఇళ్లు నిర్మించుకొనేందుకు కూడా బాధితుల తరపున కృషి చేస్తానని భూమా బాధితులకు హామీనిచ్చారు.

# పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టండి

**– జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య**



మాట్లాడుతున్న జేసీ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** ఫేస్–2లో జరుగుతున్న రీ సర్వే పనులకు సంబంధించి గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న 22ఏ పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత మండలాల తహసీల్దార్లను టెలికాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆదేశించారు. మంగళవారం జిల్లా అధికారులు, మండల స్పెషలాఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులతో రీ సర్వే అంశంపై జేసీ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ సర్వే పనులకు సంబంధించి ముఖ్యంగా ఫేస్–2లో 22ఏ పనులకు సంబంధించి ఒక దిగువపాడు గ్రామం తప్ప మిగిలిన గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తి చేయాలని సంబంధిత మండలాల తహసీల్దార్లను ఆదేశించారు. 1323భూ హక్కుల పత్రాల పంపిణబు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి కౌతాళం, పెద్దకడుబూరు, కల్లూరు, కర్నూలు రూరల్, సి.బెళగల్, హోళగుంద, నందవరం మండలాల్లో స్థల సమ్య ఉన్న ప్రదేశాలను తనిఖీ చేసి ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల తహసీల్దార్లను ఎంపీడీవోలను జేసీ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్‌లో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి, పత్తికొండ ఆర్డీవో మోహన్‌దాస్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# రమణారెడ్డి ఫిర్యాదుల పై ఎప్పటికప్పుడు స్పందించాము



నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** ఆళ్ళగడ్డ మండలం చింతకుంట గ్రామానికి చెందిన రమణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందించామని అయితే రమణారెడ్డి విచారణకు సరిగ్గా సహకరించలేదని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. రమణారెడ్డి ఫిర్యాదులు పూర్తిగా కుటుంబ సమస్యలని అయినా గత సంవత్సరం జులైలోనే ఆళ్ళగడ్డ పోలీసుస్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదు చేశామన్నారు. కేసు విచారణలో తప్పుడు ఫిర్యాదని తేలిందన్నారు. నిన్న కొన్ని పత్రికల్లో మా కుటుంబం ఆత్మహత్య చేసుకునేందుకు అనుమతించండంటూ పత్రికల్లో వచ్చిన వార్తలు పూర్తిగా నిరాదరణమన్నారు. రమణారెడ్డి, అతని సోదరుడు భాస్కర్‌రెడ్డికి సంబంధించిన అన్నదమ్ముల ఆస్తి పంపకాలు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వారి ఆస్తి సమస్యను కోర్టులోనే పరిష్కరించుకోవాలని తెలిపామన్నారు.

# కొలిచేవారికి కొంగు బంగారం చింతలాముని నల్లారెడ్డి



గోనెగండ్లలో వెలసిన చింతలాముని, నల్లారెడ్డి స్వాములు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :**
నేటి నుంచి ఐదు రోజుల పాటు గోనెగండ్లలో దశిమి మహోత్సవం గోనెగండ్ల, అక్టోబరు 3: కొలిచేవారికి కొంగుబంగారంగా, భక్తుల కోర్కెలు తీర్చే కలియుగదైవంగా చింతలాముని నల్లారెడ్డిస్వాముల వారిని భక్తులు నమ్ముతారు. భాద్రపద మాసంలో ఆదోని డివిజన్లో అత్యంత వైభంగా జరిగే ఉత్సవాల్లో గోనెగండ్ల దశమి ఉత్సవానికి ప్రత్యేక ఉంది. ఈ ఉత్సవాలను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఇప్పటికే స్వామి వారి ఆలయాన్ని ప్రత్యేక రంగులతో అలంకరించారు. దశమి మహోత్సవం ఈ నెల 4 నుంచి 8 వతేది వరకు జరుగును. 4వ తేదిన రాత్రి 2 గంటలకు పల్లకిసేవతో స్వామి వారి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 5 వతేది దశిమి ఉత్సవం జరుగును, 6వ తేదిన సాంస్కృతిక కార్యక్రమాలు, 7వ తేదిన పారువేట ఉత్సవం, 8వ తేదిన ఆరాధన ఉత్సవంతో స్వామివారి దశమి ఉత్సవం ముగుస్తుంది.

**శ్రీస్వామివారి జీవిత చరిత్ర:** చింతాలముని, నల్లారెడ్డి స్వాములు ఇద్దరు గురుశిష్యులు వారు చిన్న నాటి నుంచి చూపిన మహిమలను ఈ ప్రాంతవాసులు కథలుగా చెప్పుకుంటారు. 4వ తేదీన తెల్లవారు జామున జరుగు స్వామి వారిఅశ్వసేవా ఎంతో ప్రాముఖ్యతను చోటు చేసుకుంది. ఆశ్వంను సాక్షత్తు స్వామి వారి రూపంగా భక్తులు కొలుస్తారు. స్వామి వారి ఆశ్వాన్ని ప్రత్యేకంగా అలంకరించి దేవాలయంలోపూజలు చేస్తారు. అనంతరం రాత్రి 2 గంటలకు ఓబిలేసు స్వామి దేవాలయం నుంచి ఆశ్వాన్ని మేళతాళలతో ఊరేగిస్తు చింతలాముని నల్లారెడ్డి స్వామి దేవాలయం కు చేరుకుంటారు. ఆ దారిలో భక్తులు ఆశ్వానికి పళ్లు, పూలు సమర్పిస్తారు. ఆశ్వం కదిలే కదలికలను బట్టి ఆ ఎడాది పాడి పంటలు ఉంటాయని భక్తుల నమ్మకం.



రంగులతో అలంకరించిన దేవాలయం

**ఎక్కువగా నల్లారెడ్డి, మునిస్వాముల పేర్లే:**

గ్రామంలో కొలువైన చింతలాముని, నల్లారెడ్డి స్వాముల పేరుతో ఎక్కువ మంది ఉన్నారు. చాల మంది తమకు పుట్టిన బిడ్డలకు స్వామి వారి పేర్లు పెట్టుకుంటు మొక్కులు తీరు బ్చుకుంటారు. ఎక్కువగా నల్లారెడ్డి స్వామి పేరును నల్లరెడ్డి, నల్లన్నగా, చింతలాము స్వామి పేరును మునిస్వామి, మునెప్పగా, ఆడబిడ్డకైతే మునెమ్మగా పిలుచుకుంటారు.

**భక్తులకు ప్రత్యేక సదుపాయాలు :**

ఏపీ నుంచే కాక కర్ణాటక, తెలంగాణ, మహరాష్ట్రల నుంచి వేలాది మంది భక్తులు ఈ వేడుకలకు హాజరవుతారు. కావున వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేవాలయ నిర్వాహకులు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఉచిత భోజన సౌకర్యం, రాత్రి బస కార్యక్రమాలు చేపట్టారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ తిమ్మారెడ్డి ప్రత్యేక బందోబస్తును నిర్వహిస్తున్నారు.

# జగనన్న కాలనీలలో రోడ్లు ఎక్కడ ..?

**-ఎక్కడ చూసినా గుంతలే.. - ఇబ్బందుల్లో లబ్ధిదారులు..**
**- ప్రభుత్వ సొమ్మును నిర్వీర్యం చేస్తున్న అధికారులు - సంబంధిత జిల్లా అధికారులు పర్యవేక్షణ లోపం**

**పత్తికొండ టౌన్ మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలో జగనన్న కాలనీలు పట్టణ శివారులో ఆదోని రోడ్డు వైపు రెండు గుత్తి రోడ్డు వైపు ఒకటి సందోలి రోడ్డు వైపున ఒకటి మొత్తం నాలుగు ఏర్పాటు చేసి మొత్తం 842 ఇళ్లు ప్రభుత్వం మంజూరు చేసింది. అవి వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయి. వర్షాలు కురిస్తే చాలు బురదమయమై వాహనాలు వెళ్లేందుకు వీల్లేకుండా పోతుంది ఇప్పటికీ ప్రధాన దారులు గుంతలతో దర్శనమిస్తున్నాయి. ఇంటర్నల్ రోడ్లు చెప్పాల్సిన అవసరంలేదు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన సామాగ్రిని తీసుకెళ్లేందుకు వాహనాలు రావడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇసుక తీసుకొచ్చిన ట్రాక్టర్లు పూర్తిగా గుంతల్లో ఇరుక్కు పోతున్నాయని. ముఖ్యంగా ఆటోలు ఇక్కడికి వచ్చేందుకు ససేమిరా అంటున్నారు. వచ్చినా అధిక బాడుగ తీసుకుంటున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. జగనన్న కాలనీల లోఅద్వాన పరిస్థితుల్లో రోడ్లు ఉన్నాయనిఎక్కడ చూసిన గుంతలే ఉండడం వల్ల ప్రతి పనికి అధికరేటు. పెట్టాల్సి వస్తుందని దీంతో ఇంటి నిర్మాణము వ్యయం భారీగా పెరిగిపోతోందని, దీన్ని భరించలేకపోతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. జగనన్న కాలనీ లో ప్లాట్లు ఏర్పాటు చేసి లక్షలు ఖర్చుపెట్టి గ్రావెల్ రోడ్లు వేశామని ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు అధికారులు చెప్పుకుంటున్నారు. అయితే వాటి చాయలే జగనన్న కాలనీలలో కనబడడం లేదని కాలనీలలో గ్రావెల్ రోడ్లు ఎక్కడ అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు ప్రభుత్వం ప్రజల కోసం వెచ్చించిన సొమ్మును అధికారులు నిర్వీర్యం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు కాలనీలో సరైన మౌలిక వసతులు కరువయ్యాయన్నారు రోడ్లు అధ్వానంగా ఉన్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని సంబంధిత జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపమని లబ్దిదారులు ఆరోపించారు.



జగనన్న కాలనీలో రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్న దృశ్యం